మెయిన్
# టీ-మీడియా
సామాజికం.. ప్రజల పక్షం...
సంపుటి : 8
సంచిక : 136
పేజీలు : 3
సోమవారం 08 డిసెంబర్, 2025
GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in
ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

## శ్రీవారి దర్శనానికి 15 గంటల సమయం

**టీ మీడియా, నవంబర్ 7,తిరుపతి:**




తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. వరుస సెలవులు కావడంతో వైకుంఠం క్యూ కాంప్లెక్స్ లోని 20 కంపార్ట్ మెంట్లలో వేచివున్న భక్తులకు శ్రీవారి సర్వదర్శనానికి 15 గంటల సమయం పడుతోంది. నిన్న శ్రీవారిని 82,007 మంది భక్తులు దర్శించుకున్నారు. 39,154 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. శ్రీవారికి కానుకల రూపంలో రూ. 3.13 కోట్ల హుండీ ఆదాయం వచ్చిందని టీటీడీ అధికారులు వెల్లడించారు. టైంస్లాట్ టికెట్లు కలిగిన భక్తులకు 6 గంటలు, ప్రత్యేక ప్రవేశ టికెట్లు కలిగిన భక్తులకు 5 గంటల్లో దర్శనమవుతోందని, సర్వదర్శనానికి టికెట్లు ఉన్న భక్తులు నిర్దేశించిన సమయానికే క్యూలోకి వెళ్లాలని టీటీడీ విజ్ఞప్తి చేసింది.

### నేటి నుంచే ప్రతిష్టాత్మక

# 'గ్లోబల్ సమిట్'









- హైదరాబాద్ నలుమూలలా ' 3 డి' ముస్తాబు
- హుస్సేన్‌సాగర్‌లో ప్రత్యేక ఆకర్షణగా వాటర్ థీమ్ ఏర్పాటు

**టీ మీడియా, నవంబర్ 7, హైదరాబాద్ బ్యూరో :**

తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్?ను పురస్కరించుకుని హైదరాబాద్ సంప్రదాయ, సాంకేతిక హంగులతో ముస్తాబవుతోంది. చార్మినార్, సచివాలయం వద్ద త్రీడీ ప్రొజెక్షన్ మ్యాపింగ్, హుస్సేన్ సాగర్?లో వాటర్ థీమ్ ఏర్పాటు కానున్నాయి. శంషాబాద్ ఎయిర్ పోర్టు నుంచి ఫ్యూచర్ సిటీ వేదిక వరకు భారీ ఎల్ఈడీ తెరలు పెట్టనున్నారు. హైదరాబాద్ నలుమూలలా సమిట్ లోగోలతో 1,500 జెండాలు రెపరెపలాడనున్నాయి.తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్‌కు దేశ, విదేశాల నుంచి వచ్చే ప్రతినిధులను ఆకట్టుకునేలా ప్రభుత్వం హైదరాబాద్‌ను అందంగా ముస్తాబు చేస్తోంది. ఓవైపు అత్యాధునిక టెక్నాలజీ హంగులు, మరోవైపు తెలంగాణ ప్రత్యేక ఆకర్షణల మేళవింపులతో ఏర్పాట్లు తుది దశకు చేరుకున్నాయి. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ప్రముఖ ప్రదేశాలు, చెరువులు, రహదారులు, సమిట్ వేదిక ఇలా అన్నిచోట్లా హైటెక్ ప్రొజెక్షన్లు, డిజిటల్ రూపంలో ప్రదర్శనలు, ఆధునిక విజువల్ ఎఫెక్టులతో ప్రత్యేకంగా పెట్టుబడుల పండగ వాతావరణం స ృష్టిస్తున్నారు. చార్మినార్, కాచిగూడ రైల్వే స్టేషన్ భవనంపై ప్రత్యేక లైటింగ్ ప్రొజెక్షన్ ఏర్పాటు చేసి, నగరానికి వచ్చే జాతీయ, అంతర్జాతీయ అతిథులకు తెలంగాణ సాంస్క ృతిక వైభవాన్ని చూపించనున్నారు. సచివాలయం వద్ద త్రీడీ ప్రొజెక్షన్ మ్యాపింగ్?తో రాష్ట్ర అభివ ృద్ధి తీరును, భవిష్యత్ లక్ష్యాలను ఆకర్షణీయంగా చూపించేలా ప్రణాళిక రూపొందించారు. తెలంగాణ రైజింగ్-2047 లక్ష్యాలు అందరికీ అర్థమయ్యే రీతిలో డిస్‌ప్లేలు ఏర్పాటు చేయనున్నారు.

### వేడుక వైభవాన్ని కళ్లకు కట్టేలా

దుర్గం చెరువులో ప్రత్యేక ఆకర్షణగా గ్లోబ్ ఆకారంలో తేలియాడే ప్రొజెక్షన్ ఏర్పాటు చేస్తున్నారు. ఇందులో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్ లోగోను ఇన్‌లిట్ టెక్నిక్‌తో ప్రదర్శించనున్నారు. హుస్సేన్‌సాగర్‌లో వాటర్ ప్రొజెక్షన్ ద్వారా భారత్ ఫ్యూచర్ సిటీ, మహిళా సాధికారత, యువత-రైతు ప్రధాన కార్యక్రమాలు, మూడు ట్రిలియన్ డాలర్ల ఎకానమీ లక్ష్యం వంటి ముఖ్య అంశాలను ప్రదర్శించనున్నారు. శంషాబాద్ విమానాశ్రయం నుంచి సమిట్ వేదిక వరకు వెళ్లే రోడ్డుపై భారీ డిజిటల్ ఎల్?ఈడీ స్క్రీన్లను ఏర్పాటు చేస్తున్నారు. ఈ స్క్రీన్లపై భారత్ ఫ్యూచర్ సిటీకి ఎలా చేరుకోవాలి? ఎంత దూరం? వంటి వివరాలు పొందుపరుస్తున్నారు. నగర వ్యాప్తంగా గ్లోబల్ సమిట్ లోగోతో తయారు చేయించిన 1,500 రంగురంగుల జెండాలతో వేడుక వైభవాన్ని కళ్లకు కట్టనున్నారు. హైదరాబాద్‌లో 10 వేర్వేరు ప్రదేశాల్లో ప్రత్యేక సమాచార స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నారు. అక్కడ సమిట్‌కు సంబంధించిన వివరాలు, ఫ్యూచర్ సిటీ ప్రణాళిక, డిజిటల్ స్క్రీన్లపై విజువల్స్, సమిట్ బ్రోచర్లు అందుబాటులో ఉంచనున్నారు. వాలంటీర్లు ప్రజలకు సమిట్ డైలీ షెడ్యూల్?ను వివరించి అవగాహన కల్పించేలా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఫ్యూచర్ సిటీలో డిజిటల్ తెరలతో నిర్మించిన టన్నెల్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. 50 మీటర్ల పొడవుతో త్రీడీ డిజైన్లతో ఇంటరాక్టివ్ డిస్‌ప్లే రూపంలో ముస్తాబైన సొరంగం గుండానే సమిట్‌కు చేరుకోవాల్సి ఉంటుంది. అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణ అందరి ద ృష్టిని ఆకర్షించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఏర్పాట్లపై ప్రత్యేక ద ృష్టి సారించింది.

### గ్లోబల్ సమిట్‌కు రండి

ఇదిలా ఉండగా, తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్‌కు రావాలని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ హర్యానా, పంజాబ్ రాష్ట్రాల ప్రభుత్వాలను ఆహ్వానించారు. హర్యానా ముఖ్యమంత్రి నాయబ్ సింగ్ సైనిని కలిసిన మంత్రి, డిసెంబర్ 8, 9 తేదీల్లో హైదరాబాద్‌లో జరిగే సమిట్‌కు రావాల్సిందిగా ఆహ్వాన పత్రాన్ని అందించారు. అలాగే పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ విదేశీ పర్యటనలో ఉండటంతో పంజాబ్ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హార్పల్ సింగ్?ను కలిసి ఆహ్వానం అందించారు. ఒడిశా రాష్ట్ర ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝిని మంత్రి వాకిటి శ్రీహరి ఆహ్వానించారు. భువనేశ్వర్?లోని సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ఒడిశా ముఖ్యమంత్రిని శాలువాతో సత్కరించారు.

# నైట్ క్లబ్‌లో పేలిన సిలిండర్

- 25మంది మృతి
- ఘటనాస్థలాన్ని పరిశీలించిన సీఎం

**టీ మీడియా, నవంబర్ 7, గోవా :**

గోవాలో ఘోర అగ్నిప్రమాదం జరిగింది. ఓ నైట్ క్లబ్‌లో సిలిండర్ పేలి 25 మంది మ ృతి చెందారు. అనేక మంది గాయపడ్డారు. ప్రమాదానికి గురైన నైట్ క్లబ్‌ను గోవా సీఎం ప్రమోద్ సావంత్ పరిశీలించారు. మరోవైపు ఈ ఘటనపై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ఉత్తర గోవాలోని అర్పోరా గ్రామంలో ఉన్న 'బర్చ్ బై రోమియో లేన్' నైట్ క్లబ్‌లో శనివారం అర్ధరాత్రి ఈ ప్రమాదం జరిగింది. నైట్‌క్లబ్‌ను చెక్కతో నిర్మించడం వల్ల సిలిండర్ పేలడం వల్ల అగ్నికీలలు వేగంగా వ్యాపించాయి. దీంతో 25 మంది ప్రాణాలు కోల్పోయారు. ప్రమాదం గురించి తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలికి చేరుకున్నారు. అతికష్టం మీద మంటలను అదుపు చేశారు. రాత్రంతా సహాయక చర్యలు కొనసాగాయి. నలుగురు పర్యటకులు కాగా, 14 మంది సిబ్బంది ఉన్నట్లు ప్రాథమిక నివేదికలు వెల్లడిస్తున్నాయి. మిగిలిన వారి వివరాలు వెల్లడి కావాల్సి ఉంది. సిలిండర్ పేలడంతోనే ఈ ప్రమాదం జరిగినట్లు అధికారులు భావిస్తున్నారు. బాధితులను గుర్తించి, వారి కుటుంబాలకు సమాచారం ఇచ్చేందుకు అధికారులు ప్రయత్నాలు చేపట్టారు.

### ప్రత్యక్ష సాక్షులు కీలక వివరాలు

ఘోర అగ్నిప్రమాద ఘటనపై లను వెల్లడించారు. వారి కథనం ప్రకారం, అర్పోరా గ్రామంలోని 'బర్చ్ బై రోమియో లేన్' నైట్ క్లబ్‌లో గ్రౌండ్ ఫ్లోర్‌తో పాటు ఒక అంతస్తు ఉంది. గ్రౌండ్ ఫ్లోర్‌లో రిసెప్షన్, వంటగది ఉన్నాయి. మొదటి అంతస్తులో డ్యాన్స్ ఫ్లోర్, సందర్శకుల కుర్చీలు, బార్ ఉన్నాయి. వీకెండ్ కావడంతో శనివారం అర్ధరాత్రి పెద్దసంఖ్యలో సందర్శకులు ఈ క్లబ్‌కు వచ్చారు. గ్యాస్ సిలిండర్ పేలడానికి ముందు, డ్యాన్స్ ఫ్లోర్‌పై దాదాపు 100 మంది డ్యాన్స్ చేస్తుండటాన్ని కళ్లారా చూశానని హైదరాబాదీ టూరిస్ట్ ఫాతిమా షేక్ చెప్పారు.సిలిండర్ పేలగానే భవనం మొత్తం మంటలు



వ్యాపించడంతో, సందర్శకులం అందరం భయాందోళనకు గురై గ్రౌండ్ ఫ్లోర్ వైపుగా పరుగులు తీశామన్నారు. మంటల ధాటికి డ్యాన్స్ ఫ్లోర్ బూడిద అయిందని ఆమె తెలిపారు. కొందరు సందర్శకులు పరుగులు తీస్తూ గ్రౌండ్ ఫ్లోర్‌లోని వంటగదిలోకి ప్రవేశించారని, అందులో ఉన్న సిబ్బందితో పాటు వాళ్లంతా అక్కడే ఇరుక్కుపోయారని ఫాతిమా చెప్పారు. ఎలాగోలా వారిలో చాలామంది వంటగది నుంచి నైట్ క్లబ్ బయటికి సేఫ్‌గా వెళ్లగలిగారని ఆమె పేర్కొన్నారు. ఈ క్లబ్‌లోనే తాటి ఆకులతో నిర్మించిన ఒక తాత్కాలిక నిర్మాణం క్షణాల్లో బూడిద కావడాన్ని తాను చూశానన్నారు.

### అనుమతులు తీసుకోకుండానే నిర్మించారు : గ్రామ సర్పంచ్

'ఈ నైట్ క్లబ్‌ను సౌరవ్ లూథ్రా నడుపుతున్నాడు. గతంలో సౌరవ్‌కు, అతడి బిజినెస్ పార్ట్‌నర్‌తో గొడవలు జరిగాయి. దానిపై ఆ ఇద్దరూ ఒకరిపై ఒకరు అర్పోరా - నాగావ్ గ్రామ పంచాయతీలో ఫిర్యాదు చేసుకున్నారు. అనంతరం మేం నైట్ క్లబ్ ఆవరణను తనిఖీ చేశాం. ఆ క్లబ్ నిర్మాణానికి అవసరమైన అనుమతులను తీసుకోలేదని మేం గుర్తించాం. దాని కూల్చివేత కోసం గ్రామ పంచాయతీ నుంచి నోటీసులు కూడా జారీ చేశాం. అయితే మా ఆదేశాలపై గ్రామ పంచాయతీల డైరెక్టరేట్ అధికారులు స్టే విధించారు. ఆ నైట్ క్లబ్ ఉన్న స్థలం సౌరవ్ లూథ్రాది కాదు. మరొకరి నుంచి దాన్ని అద్దెకు తీసుకున్నాడు. ఇకనైనా అలాంటి నైట్ క్లబ్‌లపై చర్యలు తీసుకోవాలి' అని అర్పోరా - నాగావ్ గ్రామ పంచాయతీ సర్పంచ్ రోషన్ రెడ్కర్ తెలిపారు.

### ప్రమాద స్థలాన్నిపరిశీలించిన సీఎం

అర్పోరా గ్రామంలో ప్రమాదానికి గురైన నైట్ క్లబ్‌ను గోవా సీఎం ప్రమోద్ సావంత్ పరిశీలించారు. నైట్‌క్లబ్‌లో నిబంధనలు పాటించలేదని ప్రాథమికంగా గుర్తించామని చెప్పారు. సమగ్ర విచారణ జరిపి నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అంతేకాకుండా ఈ క్లబ్ నడిచేందుకు అనుమతిచ్చిన అధికారులపై సైతం చర్యలు తీసుకుంటామని సీఎం పేర్కొన్నారు. ప్రమాదంపై సీఎం ప్రమోద్ సావంత్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఇది దురద ృష్ట ఘటనగా పేర్కొన్నారు. మ ృతుల కుటుంబాలకు సానుభూతి తెలిపారు.

# సీఎం రేవంత్ రెడ్డి మరో సంచలన నిర్ణయం

- హైదరాబాద్‌లో రోడ్లకు ప్రముఖుల పేర్లు

**టీ మీడియా, నవంబర్ 7,హైదరాబాద్ బ్యూరో :**



తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి మరో కీలక నిర?యం తీసుకున్నారు. హైదరాబాద్‌లోని పలు రోడ్లకు ప్రముఖుల పేర్లు పెట్టాలని నిర?యించారు. ఈ మేరకు ఫ్యూచర్ సిటీ ప్రధాన రహదారికి రతన్ టాటా పేరు పెట్టనుండగా.. కాన్సులేట్ రోడ్డుకు ట్రంప్ ఎవెన్యూగా నామకరణం చేయనున్నారు. ఇక గూగుల్ స్ట్రీట్ పేరుతో ఒక రహదారికి పేరు పెట్టనుండగా.. మైక్రోసాఫ్ట్ రోడ్, విప్రో జంక్షన్ల పేర్లను పరిశీలిస్తున్నారు. వీటి పేర్లపై కేంద్ర విదేశాంగ శాఖకు తెలంగాణ ప్రభుత్వం లేఖ రాయనుంది. అలాగే అమెరికా రాయబార కార్యాలయానికి లేఖ రాయాలని సీఎం రేవంత్ నిర?యించారు. రేవంత్ సర్కార్ ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తి కావడం, గ్లోబల్ సమ్మిట్‌కు సిద్ధమైన క్రమంలో ఈ నిర?యం తీసుకోవడం చర్చనీయాంశంగా మారింది. హైదరాబాద్ బ్రాండ్‌ను పెంచడం, ప్రముఖులను గౌరవించడంలో భాగంగానే నిర?యం తీసుకున్నట్లు ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి.హైదరాబాద్ వేదికగా గ్లోబల్ సమ్మిట్ నిర్వహణకు అన్నీ ఏర్పాట్లు పూర్తయ్యాయి. సోమవారం నుంచి ఫ్యూచర్ సిటీలో రెండు రోజుల పాటు జరగనున్న ఈ సదస్సులో 44కు పైగా దేశాల నుంచి 154 మంది ప్రతినిధులు హాజరుకానున్నాని తెలుస్తోంది. అంతర్జాతీయంగా పేరొందిన కంపెనీల నుంచి అనేకమంది ప్రతినిధులు ఈ సమ్మిట్ లో పాల్గొంటున్నారు. అమెరికా నుంచే 46 మంది వివిధ కంపెనీల ప్రతినిధులు హాజరుకానున్నట్లు తెలుస్తోంది.ఈ సమ్మిట్‌లో నోబెల్ బహుమతి గ్రహీత అభిజిత్ బెనర్జీ, ట్రంప్ మీడియా-టెక్నాలజీ గ్రూప్ సీఈఓ ఎరిక్ స్వైడర్, వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ సీఈవో జెరెమీ జుర్గెన్స్, నోబెల్ శాంతి బహుమతి గ్రహీత కైలాష్ సత్యార్థి, బయోకాన్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ చైర్‌పర్సన్ కిరణ్ మజుందార్-షాతో పాటు పలువురు ప్రసంగించనున్నారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగం ఉండనుంది. ప్రభుత్వ పాలన, పెట్టుబడులకు అవకాశాలు, కంపెనీలకు ప్రభుత్వ సహకారం, విజన్ 2047 డాక్యుమెంట్ లక్ష్యాలు, భారత్ ఫ్యూచర్ సిటీపై రేవంత్ మాట్లానున్నారు.ఇక అతిథులకు తెలంగాణతో పాటు హైదరాబాద్ ప్రత్యేకతలు తెలిసేలా ప్రచార సామాగ్రిని ప్రభుత్వ సిద్ధం చేసింది. ఎయిర్ పోర్టు నుంచి ఫ్యూచర్ సిటీ వరకు వివిధ రూపాల్లో ప్రదర్శన ఏర్పాట్లు చేశారు. అలాగే నగరలో కూడా ప్రచారం ఏర్పాట్లు చేశారు. లైటింగ్ ప్రొజెక్షన్, ప్రొజెక్షన్ మ్యాపింగ్, ఎల్ఈడీ స్క్రీన్స్ తో ప్రచారం చేయనున్నారు. ఇక ఈ మీటింగ్‌లో అతిథుల కోసం ప్రముఖ టాలీవుడ్ మ్యూజిక్ డైరెక్టర్ కీరవాణి సంగీత కచేరి కూడా ఏర్పాటు చేశారు. ఇక నాగార్జున సాగర్ దగ్గర ఉన్న బుద్ధవనంను ప్రతినిధులు దర్శించేలా టూరిజం శాఖ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. ఇక ప్రతినిధులకు హైదరాబాదీ బిర్యానీతో పాటు, తెలంగాణ ప్రసిద్ధ వంటలతో భోజనాలను అందించనున్నారు. అలాగే ప్రత్యేక సావనీర్లకు కూడిన బహుమతిని ప్రభుత్వం తరపున అందించనున్నారు. తెలంగాణ ప్రత్యేకమైన వంటలైన ఇప్ప పువ్వు లడ్డు, సకినాలు, చెక్కలు, బాదం కీ జాలి, నువ్వుల ఉండలు, మక్క పేలాలతో కూడిన మరో ప్రత్యేక బాస్కెట్‌ను కూడా అతిథులకు గిఫ్ట్‌గా అందించనున్నారు.

## ఫుట్ బాల్ మ్యాచ్ ఏర్పాట్లను పరిశీలించిన డిప్యూటీ సీఎం

**టీ మీడియా, నవంబర్ 7,హైదరాబాద్:**



ప్రపంచ ప్రఖ్యాత ఫుట్ బాల్ ప్లేయర్ లియోనల్ మెస్సీకి ప్రపంచవ్యాప్తంగా భారీ ఆదరణ ఉందని, ఆయనకు ప్రత్యేక భద్రతా వ్యవస్థ ఉంటుందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఈనెల 13న ఉప్పల్ స్టేడియంలో జరగనున్న మెస్సీ ఫ్రెండ్లీ ఫుట్ బాల్ మ్యాచ్ ఏర్పాట్లను డిప్యూటీ సీఎం భట్టి పర్యవేక్షించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ... తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ఉత్సవాల్లో పాల్గొనేందుకు లియోనల్ మెస్సీ సైతం ఆసక్తి చూపారని తెలిపారు.దేశం నలుమూలల నుంచి వేలాది మంది ఫుట్ బాల్ క్రీడాభిమానులు మ్యాచ్ కోసం వస్తున్న నేపథ్యంలో భద్రత, సౌకర్యం తదితర అంశాలను ద ృష్టిలో పెట్టుకొని నిర్దేశించిన సమయం కంటే ముందే అభిమానులు స్టేడియంలోకి చేరుకుని వారి వారి సీట్లలో కూర్చోవాలని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, అడిషనల్ డీజీ విజయ్ కుమార్, రాచకొండ సీపీ సుధీర్ బాబు, రోహన్ రెడ్డి, శివసేన రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

Spot Speed NEWS
T MEDIA
న్యూస్ ఏజెన్సీ & మీడియా కన్సల్టెన్సీ
మామిళ్ళగూడెం, ఖమ్మం. సెల్ : 8919710365
మా సేవలు : ఉపన్యాసాలకు పాయింట్లు,
ప్రెస్ నోట్స్, ప్రత్యేక సంచికలు, యాడ్ డిజైన్స్, పేజ్ మేకింగ్
Please Subscribe : tmedia.net.in

## వాహన ఫిట్‌నెస్ ఛార్జీలపై కన్నెర్ర

- 9 నుంచి గూడ్స్ రవాణా బంద్

**టీ మీడియా, నవంబర్ 7, విజయవాడ బ్యూరో :**



రాష్ట్ర రవాణా రంగంపై కారుమబ్బులు కమ్ముకుంటున్నాయి. నిత్యావసరాల నుంచి నిర్మాణ సామాగ్రి వరకు సరుకులను చేరవేసే లారీల చక్రాలు ఆగిపోనున్నాయి. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న తాజా నిర?యం లారీ యజమానుల నెత్తిపై పిడుగులా పడింది. పాత వాహనాల టెస్టింగ్, ఫిట్‌నెస్ ఫీజులను భారీగా పెంచడంపై రవాణా రంగం భగ్గుమంటోంది. 13 ఏళ్లు దాటిన వాహనాలపై మోపిన ఈ అదనపు భారాన్ని వెంటనే ఉపసంహరించుకోకపోతే ఈ నెల 9వ తేదీ అర్ధరాత్రి నుంచి నిరవధిక నిరసనకు దిగాలని లారీ ఓనర్స్ అసోసియేషన్ నిర?యం తీసుకుంది.

### గూడ్స్ షెడ్లు, షిప్ యార్డులు బంద్

ఏపీ లారీ ఓనర్స్ అసోసియేషన్ తీసుకున్న ఈ నిర?యం రాష్ట్ర రవాణా వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపనుంది. అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వై.వి. ఈశ్వరరావు ప్రకటించిన వివరాల ప్రకారం, ఈ నెల 9వ తేదీ అర్ధరాత్రి నుంచి రాష్ట్రవ్యాప్తంగా రైల్వే గూడ్స్ షెడ్లు, షిప్ యార్డుల నుంచి నడిచే సుమారు 10 వేలకు పైగా గూడ్స్ రవాణా వాహనాలను ఎక్కడికక్కడ నిలిపివేయనున్నారు. లారీలు రోడ్డెక్కకపోతే ఎగుమతులు, దిగుమతులు పూర్తిగా స్తంభించిపోయి వ్యాపార వర్గాలకు, సామాన్య ప్రజలకు ఇబ్బందులు తప్పేలా లేవు.

### లబోదిబోమంటున్న యజమానులు

కేంద్రం పెంచిన ఫీజుల పెంపుదల చూసి లారీ యజమానులు లబోదిబోమంటున్నారు. 13 నుంచి 20 ఏళ్ల వయసున్న వాహనాలపై ఫీజులను గణనీయంగా పెంచారు. ఇక 20 ఏళ్లు దాటిన వాహనాల పరిస్థితి మరీ దారుణంగా మారింది. ఇప్పటివరకు రూ. 1,300 మాత్రమే ఫిట్‌నెస్ ఫీజుగా చెల్లిస్తుండగా, కొత్త నిబంధనల ప్రకారం ఏకంగా రూ. 33,000 చెల్లించాల్సి వస్తోంది. డీజిల్ ధరలు, టోల్ చార్జీలు, ఇతర నిర్వహణ ఖర్చులతో ఇప్పటికే నష్టాల్లో ఉన్న తమపై, ఈ కొత్త ఫీజులు పెనుభారంగా మారాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### రాష్ట్ర ప్రభుత్వానిదే అధికారం

కేంద్రం తెచ్చిన ఈ నిబంధనలను రాష్ట్రంలో అమలు చేయకుండా ఆపే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉందని అసోసియేషన్ వాదిస్తోంది. పాత వాహనాలపై అదనపు టెస్టింగ్, ఫిట్‌నెస్ చార్జీల పెంపును తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు వెంటనే స్పందించి, ఫీజులు తగ్గించేలా నిర?యం తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో 9వ తేదీ నుంచి ఆందోళన తీవ్రతరం చేస్తామని, వెనక్కి తగ్గేది లేదని హెచ్చరించారు.

# అంగన్వాడీ పిల్లలకు ఏకరూపు దుస్తులు

- **రాష్ట్రవ్యాప్తంగా అమలు**

**టీ మీడియా, నవంబర్ 7, హైదరాబాద్ బ్యూరో :**

సాధారణంగా పాఠశాలలో ఏకరూపు దుస్తులు ధరించడం వల్ల పిల్లలో సమానత్వ భావన కలుగుతుంది. అయితే ఇదే విధానాన్ని ఇకపై అంగన్వాడీ కేంద్రాలలోనూ అమలు చేసేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రంగం సిద్ధం చేసింది. వివరాల్లోకి వెళితే..అంగన్?వాడీ కేంద్రాల పిల్లలకు ఏకరూప దుస్తులు పంపిణీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర?యం తీసుకుంది. ప్రభుత్వ పాఠశాలల తరహాలోనే పూర్వప్రాథమిక విద్యనభ్యసించే అంగన్?వాడీ పిల్లలకు దుస్తులు అందించి విద్యావ్యవస్థలో మార్పు తీసుకురావటానికి ఏర్పాట్లు చేస్తోంది. కాగా ఖమ్మం జిల్లాలో 19,392 మందికి రెండు జతల చొప్పున అందజేసేందుకు అధికార యంత్రాంగం సన్నద్ధమైంది.

**ఎందుకీ దుస్తులు**

అంగన్?వాడీ కేంద్రాలను ప్రీ ప్రైమరీ పాఠశాలలుగా బలోపేతం చేయడానికి ప్రభుత్వం సంకల్పించింది. ఈ నేపథ్యంలో నర్సరీ పాఠశాలలకు దీటుగా వీటిని తీర్చిదిద్దటానికి చర్యలు చేపడుతోంది. ఏకరూప దుస్తులు ధరించడం ద్వారా పిల్లల్లో బాల్యం నుంచే క్రమశిక్షణ అలవడుతుంది. అలాగే ఆర్థిక నేపథ్యంతో సంబంధం లేకుండా అందరూ ఒకే దుస్తుల్లో కనిపించడం వల్ల పేద, ధనిక వ్యత్యాసాలు తొలగిపోయి సమానత్వం పెంపొందుతుంది. ఆకర్షణీయమైన దుస్తులు పిల్లలను అంగన్?వాడీ కేంద్రాలకు వచ్చేలా ప్రోత్సహిస్తూ హాజరు శాతం పెంచటానికి దోహదపడతాయి.

**ఆర్థిక అంశాలకు ప్రాధాన్యం**



ప్రభుత్వం ఏకరూప దుస్తులు ఉచితంగా అందించి తల్లిదండ్రులకు ఆర్థిక భారాన్ని తగ్గిస్తుంది. దుస్తుల తయారీ బాధ్యతను మహిళాశక్తి సంఘాలకు అప్పగించి ఉపాధి, భరోసా కల్పిస్తుంది. అంగన్వాడీ కేంద్రాలకు హాజరయ్యే 3 నుంచి 6 సంవత్సరాల పిల్లలకు ఈ దుస్తులను అందిస్తుంది. ప్రత్యేక రకాలను ఎంపిక చేసి డిజైన్లను రూపొందించింది. బాలురకు చొక్కా, నిక్కరు, బాలికలకు ఫ్రాక్ (గౌను) సాధారణంగా ఉండేలా యూష్? కలర్, ఎరుపు రంగు ఫ్లోరల్ రంగులతో ఆకర్షణీయమైన కలయికలో దుస్తులను సిద్ధం చేసింది. ఒక్కో చిన్నారికి రెండు రంగులకు చెందిన రెండు జతలను అందజేస్తుంది.

**పోషకాహార లోపాన్ని అధిగమించేందుకు**

మరోపక్క రాష్ట్రంలోని చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని అధిగమించేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణను సిద్ధం చేస్తోంది. అంగన్?వాడీ కేంద్రాలకు పూర్వ ప్రాథమిక విద్య కోసం వచ్చే పిల్లలందరికీ క్రమం తప్పకుండా పాలు అందించనున్నారు. సర్కారు ఉదయం పూట అల్పాహారం కింద ఉప్మా ఇస్తారు. అయితే అంగన్వాడీల్లోని 3 నుంచి 6 ఏళ్ల వయసున్న పిల్లలకు ఇప్పటి వరకు ఒక పూట అన్నం అందిస్తూ రోజుకు ఒక గుడ్డు చొప్పున ఇస్తున్నారు. ఇప్పుడు వీరికి అదనంగా 100 మిల్లీ లీటర్ల పాలు, ఉదయం అల్పాహారం కూడా ఇవ్వాలని అధికారులు ప్రణాళికలు రూపొందిస్తున్నారు.

**చిరుధాన్యాలతో పాటు పల్లి చిక్కీలు**

జాతీయ స్థాయిలో పోల్చితే రాష్ట్రంలోని చిన్నారులు వయసుకు తగిన ఎత్తు, ఎత్తుకు తగిన బరువు, బరువు సరిగా లేనట్లు సర్వేల్లో వెల్లడైంది. ఈ లోపాన్ని అధిగమించేందుకు పలు కార్యక్రమాలను, పోషకాహార ప్రణాళికను సంబంధిత శాఖ సిద్ధ చేస్తోంది. కౌమార బాలికలకు చిరుధాన్యాలతో పాటు పల్లి చిక్కీలు ఇస్తున్న ప్రభుత్వం కొత్తగా వారికి అదనపు పోషకాహారం ఇవ్వాలని ఆలోచన చేస్తోంది.

**వంద రోజులు న్యూట్రిషన్ మిషన్**

ఈ మేరకు వంద రోజుల న్యూట్రిషన్ మిషన్? ప్రచారాన్ని త్వరలోనే నిర్వహించనుంది. గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ, ప్రజాసంబంధాల, పంచాయతీరాజ్?, వైద్య ఆరోగ్య, పౌరసరఫరాలు, విద్య, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖలను సమన్వయం చేసుకుంటూ శిశు సంక్షేమశాఖ ముందడుగు వేయనుంది.




# రోడ్డు ప్రమాదం.. ఇద్దరు యువకులు మృతి

**టీ మీడియా, నవంబర్ 7,హైదరాబాద్:**

నగరంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఇద్దరు యువకులు ప్రాణాలు కోల్పోయారు. లాలాపేట వద్ద ఆదివారం ఉదయం ఓ కారు రోడ్డు డివైడర్ను ఢీకొట్టింది. ఈ ఘోర ప్రమాదంలో ఇద్దరు యువకులు మ ృతి చెందగా, మరో ఇద్దరికి తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలికి చేరుకొని గాయపడిన క్షతగాత్రులను చికిత్స నిమిత్తం సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ప్రమాదం జరిగినప్పుడు బాధితులు కీసర నుండి తార్నాకకు అల్పాహారం కోసం ప్రయాణిస్తున్నట్లు సమాచారం. మ ృతులలో ఒకరిని మల్కాజ్‌గిరి నివాసి హర్షవర్ధన్‌గా పోలీసులు గుర్తించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

# రాజకీయ సైద్ధాంతిక శిక్షణ అవసరం

- **జనసేవా దళ్ శిక్షణను ప్రారంభించిన దండి సురేష్**

**టీ మీడియా , డిసెంబర్ 7, ఖమ్మం రూరల్ :**

యువతలో రాజకీయ సైద్ధాంతిక శిక్షణతో పాటు సమాజం పట్ల అవగాహన అవసరమని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ అన్నారు. ఆదివారం ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని ఏదులాపురం క్రాస్ రోడ్డు సమీపంలోని ఓపెన్ గ్రౌండ్లో ఖమ్మం రూరల్ మండలం మొదటి దశ జనసేవా దళ్ శిక్షణా శిబిరం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. తొలుత అక్కడ ఏర్పాటు చేసిన ఏఐవైఎఫ్ ( అఖిలభారత యువజన సమాఖ్య) అరుణ పతాకాన్ని సిపిఐ జిల్లా సమితి సభ్యుడు చెరుకుపల్లి భాస్కర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ... జనాభాలో సగానికి పైగా కలిగిన యువత పాలక వర్గాల తీరుతో నైరాశ్యానికి గురవుతుందన్నారు. ఉపాధి, ఉద్యోగాల కల్పనలో పాలకులు విఫలం కావడంతో యువశక్తి నిర్వీర్యమవుతుందన్నారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితులలో యువత చైతన్యవంతమైన ఆలోచనలతో రాజకీయాల్లోకి రావాలని వామపక్ష ప్రజాతంత్ర లౌకిక శక్తులకు మద్దతుగా నిలవాల్సి ఉందన్నారు. నిరుద్యోగం పెరిగిన నేపథ్యంలో పాలకులు కర్మ సిద్ధాంతాన్ని బోధిస్తూ పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆయన తెలిపారు. సుదీర్ఘ కాలం పోరాటాలతో అనేక హక్కులను, సంక్షేమ పథకాలను సాధించిన భారత కమ్యూనిస్టు పార్టీ శత వార్షికోత్సవ ముగింపు ఉత్సవాలను జనవరి 18న ఖమ్మంలో జరగనున్నాయన్నారు. ఈ సందర్భంగా జిల్లా



వ్యాప్తంగా ఐదువేల మంది యువకులకు జన సేవాదళ్ శిక్షణ ఇస్తుమన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ చరిత్రను నేటి తరానికి తెలియజేస్తూ సమస్యలపై జరిగే పోరాటాలకు సంబంధించి కార్యోన్ముఖులను చేయడమే లక్ష్యంగా శతాబ్ది ఉత్సవాలను నిర్వహిస్తున్నామని సురేష్ తెలిపారు. శిక్షణను ఇన్స్ట్రక్టర్ మురళీకృష్ణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మిడకంటి చిన్న వెంకటరెడ్డి, సిపిఐ జిల్లా సమితి సభ్యుడు వెంపటి సురేందర్, సిపిఐ మండల సమితి సభ్యులు దండి రంగారావు, వెన్నం భాస్కర్, దొంతగాని వెంకన్న, గణపరపు వీరన్న మామిండ్ల నిరంజన్ రెడ్డి, పొన్నెకంటి రామకృష్ణ, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ననబాల రామకృష్ణ, ఏవైఎఫ్ రాష్ట్ర సమితి సభ్యుడు గణపరపు ఉపేందర్, ఏఐవైఎఫ్ పాలేరు నియోజకవర్గ కార్యదర్శి మామిండ్ల శ్రీనాథ్ రెడ్డి, ఏఐఎస్ఎఫ్ మండల నాయకుడు మిడకంటి అభిరామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మ దేవ్ శర్మ (ఐఏఎస్ ) వర్ధంతి

- **నివాళులర్పించిన గొండ్వాన సంక్షేమ పరిషత్**

**టీ మీడియా, డిసెంబర్7,ములుగు బ్యూరో :**



ములుగు జిల్లా భూమికి అడవికి ఆదివాసులకు వారధిగా నిలబడ్డా బ్రహ్మదేవ శర్మ ఐ ఏ ఎస్ 10వ వర్ధంతి సభ గొండ్వానా సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ములుగు జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రతాప్ అధ్యక్షతన నిర్వహించారు .ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి,కొమరం భీం కాలనీ ఆదివాసులు బీడీ శర్మకు ఘన నివాళులు అర్పించారు. ఆదివాసుల ఆత్మబంధువు,ఆదివాసి హక్కుల గొంతుక బీడి శర్మ అని పూనెం సాయి అన్నారు.బీడీ శర్మ ఆదివాసుల పక్షాన సుదీర్ఘ పోరాటం చేశారని,ఆదివాసుల స్వయంపాలన కోసం నాటి కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. ఆదివాసుల ఆత్మ బంధువును కోల్పోవడం బాధాకరమని అన్నారు.మొట్టమొదటి వచ్చి ఎస్టీ కమిషన్ చైర్మన్ గా పనిచేసే ఒక రూపాయి జీతం తీసుకున్న గొప్ప వ్యక్తి అన్నారు.ఆదివాసుల హక్కుల కోసం పోరాటం చేసే క్రమంలో ఎన్నో దాడులు ఎదుర్కొన్నట్లు తెలిపారు.కేంద్ర ప్రభుత్వాలు ఆదివాసులపై దమనకాండ కొనసాగిస్తూ ఏజెన్సీ సంపదను దోచుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.అమాయకపు ఆదివాసులను ఈ ప్రభుత్వం నయవంచన చేస్తుందని,కాంగ్రెస్ పార్టీ లంబాడీలను ఎస్టీ జాబితాలో చేర్చి తీరని అన్యాయం చేసిందని అన్నారు. కొన్ని ఏజెన్సీ గ్రామ పంచాయితీ స్థానిక ఎన్నికల్లో లంబాడి వర్గానికి చెందిన అభ్యర్థులకు సర్పంచ్ పోటీ చెపిస్తున్నారని,ఎలా అవకాశాలు కల్పిస్తుందని దీని ఆదివాసి ప్రజలు ఆలోచించాలని అన్నారు. ఏ పార్టీ అయితే లంబాడి వర్గానికి చెందిన వ్యక్తులకు అభ్యర్థులుగా పోటీ చేసే అవకాశం ఇచ్చిందో ఆ పార్టీల్ని ఏజెన్సీ గ్రామాల నుండి బహిష్కరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, రాజేష్, గోపి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# 5వ వార్డు పోరు..

- **కాంగ్రెస్ బిఆర్ఎస్ బిజెపి లకు ప్రెస్టేజ్**

**టి మీడియా ,డిసెంబర్ 7, ఇనుగుర్తి:**



మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండలం చిన్ననాగారంలో5వ,వార్డు కాంగ్రెస్, బిఆర్ఎస్,బిజెపిలకు ప్రతిష్టాత్మకంగా మారింది. కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి తుమ్మనపల్లి సతీష్ ఆ పార్టీ గ్రామ అధ్యక్షులు,బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి మద్దెల సుధాకర్ ఆ పార్టీ గ్రామ శాఖ ప్రెసిడెంట్, బిజెపి బలపరిచిన అభ్యర్థి ఆ పార్టీ స్టేట్ లీడర్ బైరు రవి లు బరిలో ఉన్నందున గ్రామ ప్రజల చూపుతో పాటు ఆయా పార్టీల మండల జిల్లా నాయకుల దృష్టి సంబంధిత వార్డు ఎలక్షన్ పడింది. ముగ్గురు అభ్యర్థులు సతీష్ తన గౌను గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని, సుధాకర్ స్టూల్ గుర్తుకు,రవి తన స్టవ్ గుర్తుకు ఓటు వేయాలంటూ ఇంటింటి ప్రచారంలో ఎవరికివారు దూసుకుపోతున్నారు.

# చిన్ననాగారంలో సర్పంచి అభ్యర్థుల ప్రచారం

**టి మీడియా ,డిసెంబర్ 7 ,ఇనుగుర్తి:**



మండలంలోని చిన్ననాగారంలో కాంగ్రెస్,బిఆర్ఎస్,బిజెపి పార్టీలు బలపరిచిన అభ్యర్థులు చెడుపాక సుజాత యాకయ్య,చెడుపాక కవిత యాకూబ్,దాసరి జ్యోతి అజయ్ లు తమ పార్టీల నాయకులు కార్యకర్తలతో కలిసి ఇల్లిల్లు తిరుగుతూ ప్రచారం నిర్వహించారు.అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తేనే గ్రామానికి నిధులు వచ్చి అభివృద్ధి చెందుతుందని చెడుపాక సుజాత చెబుతూ తమ కత్తెర గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు.గతంలో బిఆర్ఎస్ తోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని తనను గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానని చెడుపాక కవిత వివరిస్తూ తమ ఉంగరం గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను కోరారు. కేంద్రంలోని బిజెపితోనే గ్రామాల అభివృద్ధికి నిధులు వస్తున్నాయని తనను గెలిపిస్తేనే మరిన్ని నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తానంటూ దాసరి జ్యోతి తన బ్యాట్ గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను వేడుకున్నారు.తమ తమ ప్యానల్స్ కు చెందిన వార్డు సభ్యుల అభ్యర్థుల గుర్తులపైన ఓటు వేసి గెలిపించాలని వారు ప్రచారంలో చెప్పారు.

# ఆరోగ్యవంతమైన జీవితానికి గ్రుడ్డు తినాలి

- **ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**

**టీ మీడియా, డిసెంబర్ 7,మేడ్చల్:**



దుండిగల్ మున్సిపాలిటీ పరిధి ఎంఎల్ఆర్ఐటీ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (నెక్) ఆధ్వర్యంలో నిర్వహించిన జర్నలిస్ట్ ప్రీమియర్ లీగ్ (జేపీఎల్) క్రికెట్ టోర్నమెంట్ ను సిద్దిపేట శాసనసభ్యులు హరీష్ రావుతో కలిసి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పౌష్టికాహారం సమృద్ధిగా ఉన్న చౌకైన ఆహారం గుడ్డు అని, ఆరోగ్యవంతమైన జీవితానికి ప్రతీఒక్కరూ రోజు కోడి గ్రుడ్డు తప్పక తినాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పడిపూజ లోఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి

**టీ మీడియా, డిసెంబర్ 7,మేడ్చల్:**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 డివిజన్ జీడిమెట్ల పరధిలోని తత్త్వమసి సవా సమితి వారు నిర్వహించిన 18వ అయ్యప్ప స్వామి మహా పడిపూజ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసి నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖ :సంతోషాలతో ఎల్లపుడు ఉండాలని అయ్యప్ప స్వామిని కోరిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు ధమ్మని స్రావం కుమార్, డివిజన్ అధ్యక్షులు బేకు శ్రీనివాస్, సీనియర్ నాయకులు క్రిష్ణ రెడ్డి, శ్రీనివాస్, బి బ్లాక్ అధ్యక్షులు బండి శ్రీనివాస్ గౌడ్ , మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్ , శ్రీహరి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కడప మేయర్ ఎన్నిక విడుదల చేసిన జాయింట్ కలెక్టర్

**టీ మీడియా, నవంబర్ 7, కడప :**

కడప నగరపాలక సంస్థ మేయర్ ఎన్నిక కోసం జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ నోటిఫికేషన్ జారీ చేశారు. ఈ నెల 11వ తేదీన ఉదయం 11 గంటలకు కార్పొరేషన్ కార్యాలయంలో కార్పొరేటర్లు ఎక్స్ అఫీషియో సభ్యులు అందరూ కూడా ప్రత్యేక సమావేశానికి హాజరు కావాలని తెలియజేస్తూ నోటిఫికేషన్ విడుదల చేశారు. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్నీ 2 రోజుల కిందటే కడప మేయర్ ఎన్నిక కోసం నోటిఫికేషన్ విడుదల చేస్తూ ఉత్తర్వులు ఇచ్చిన నేపథ్యంలో ఇవాళ ఉదయం జాయింట్ కలెక్టర్ నోటిఫికేషన్ ఇచ్చారు.ఇటీవలే వైఎస్సార్సీపీ నేత సురేష్ బాబును మేయర్ పదవి నుంచి తొలగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. అవినీతి అక్రమాల ఆరోపణలు ఎదుర్కొంటున్న సురేష్ బాబును పదవి నుంచి తొలగించింది. డిప్యూటీ మేయర్?గా ఉన్న ముంతాజ్ బేగంను నియమించారు. అయితే మరో 5 నెలల పాలకవర్గం పదవీకాలం గడువు ముగుస్తున్న నేపథ్యంలో నగరంలో పలు అభివ ృద్ధి కార్యక్రమాలు చేయటానికి తీర్మానాలు



తప్పనిసరని భావించి మేయర్ ఎన్నిక అనివార్యమైంది. ఈ మేరకు ఎన్నికల కమిషన్ మేయర్ పదవి కోసం నోటిఫికేషన్ ఇచ్చింది. అయితే ఎన్నికల కమిషన్ ఇచ్చిన నోటిఫికేషన్?పై సురేష్ బాబు హైకోర్టులో శుక్రవారం లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. ఆయన వేసిన పిటిషన్?పై ఈ నెల 9వ తేదీన హైకోర్టు విచారణ జరపనుంది.

**అవినీతి ఆరోపణలు**

కుటుంబ సభ్యుల పేరుతో వర్ధిని కన్‌స్ట్రక్షన్ అనే సంస్థ ద్వారా కడపలో పలు సివిల్ పనులు చేపట్టారని సురేష్‌బాబుపై ఆరోపణలు ఉన్నాయి. ఈ క్రమంలో సుమారు రూ.36 లక్షల రూపాయలు అవినీతికి పాల్పడ్డారని విజిలెన్స్ అధికారులు నివేదికలో పేర్కొన్నారు. ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేసి, స్వీయ ప్రయోజనాలు పొందారని ఆరోపణలు వెల్లువెత్తాయి.విజిలెన్స్ నివేదిక ఆధారంగా, మున్సిపల్ శాఖ అనర్హత వేటు వేయడం నిర?యాత్మకమైంది. ఈ పరిణామం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. ఇప్పటికే ఒకసారి పదవి నుంచి తొలగించినప్పటికీ, కోర్టు ఆదేశాల వల్ల తిరిగి వాదనకు అవకాశం ఇచ్చారు. అయినప్పటికీ, వాదనలు పరిగణనలోకి తీసుకున్నప్పటికీ, విజిలెన్స్ రిపోర్ట్‌లోని వాస్తవాలు మారకపోవడంతో ఈసారి మున్సిపల్ శాఖ కఠిన నిర?యం తీసుకుంది. సురేష్‌బాబు వైఎస్సార్సీపీ నేతగా కడపలో మేయర్‌గా పదవిలో ఉన్నారు. అయితే ప్రస్తుత పరిణామాల నేపథ్యంలో సురేష్‌బాబు మళ్లీ కోర్టును ఆశ్రయించే అవకాశం ఉన్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఆయనకు తుది నిర?యం కోర్టులోనే వెలువడనుందని భావిస్తున్నారు

# సదర్ లాల్‌కి ప్రజామద్దతు వెల్లువ

- **రాజకీయ సమీకరణాలు వేగంగా మార్పు**

**టీ మీడియా,అశ్వాపురం, డిసెంబర్ 7:**



జరగబోయే సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో అశ్వాపురం గ్రామంలో రాజకీయ వేడి రోజు రోజుకు పెరుగుతోంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి సదర్ లాల్ ప్రచారం ఉధృతంగా సాగుతున్నది, అధికార పార్టీ బలపర్చిన అభ్యర్థి అయితే అభివృద్ధి కి ఆటంకం ఉండదు అని నిధులు వెల్లువలా తేగలిగే చాతుర్యం ఉన్న అనుభవజ్ఞుడు, కార్మిక ఉద్యమాలు చేసిన అనుభవజ్ఞుడు ఐతే గ్రామం అభివృద్ధి జరుగుతుంది అని కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి కి గ్రామ ప్రజల నుండి అనూహ్య మద్దతు వస్తున్నది.తెలంగాణా రాష్ట్ర రెవెన్యూ మరియు గృహ నిర్మాణ శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, శాసన సభ్యులు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మరియు డి సి సి బి డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య గారి ఆదేశాలతో గ్రామ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇస్తున్నారు.ప్రలోభాలకు లొంగొద్దని పనిచేసే నాయకుడిని స్వార్థం లేని నాయకుడిని ఎన్నుకోవాలని ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని వేడుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ముత్తినేని సుజాత,వార్డు అభ్యర్థులు వేములపల్లి అశ్రిత,కొమరం కౌసల్య,గుర్రం త్రివేణి, చిట్టూరి భాస్కర్, నూకల లింగయ్య,సవలం అనిల్,నూకల కనతాల ధనలక్ష్మి నాయకులు, వేములపల్లి రమేష్, షేక్ ఖధీర్, షేక్ గాలిబ్, బూతం వెంకటేశ్వర్లు,తాడబోయిన వెంకటేశ్వర్లు,వలబోజు మురళీకృష్ణ, టీ డీ పి వాసు,ఇలాసాగరపు వరప్రసాద్, హరీష్, చుంచు ప్రదీప్, కాడారి నగేష్ తదితరులు పాల్గొన్నారు

# ఆత్మకూరు వాసికి డాక్టరేట్

**టీ మీడియా, నవంబర్ 7, ఆత్మకూరు :**




వనపర్తి జిల్లా ఆత్మకూరు పట్టణానికి చెందిన రిటైర్డ్ తెలుగు ఉపాధ్యాయులు శ్రీ బాబు దేవీదాస రావ్ గారి కూతురు శ్రీమతి బాలా త్రిపుర సుందరి ఇంగ్లీషు లిటరేచర్ లో డాక్టర్ లభించింది. ఆంధ్ర ప్రదేశ్, పుట్టపర్తి సత్యసాయి జిల్లాలోని భారతీయ ఇంజనీరింగ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఇన్నోవేషన్ యూనివర్సిటీ నుండి ఆమె డాక్టర్ అందుకోనున్నారు. శ్రీమతి డాక్టర్ శిరీష ఇరువురి గారు గైడ్ గా ఆమె పరిశోధన చేసి సమర్పించిన వ్యాసాంగానికి ఈ డాక్టరేట్ లభించింది. వచ్చే జనవరిలో జరిగే యూనివర్సిటీ స్నాతకోత్సవంలో ఆమెకు డాక్టరేట్ ప్రదానం చేయనున్నారు. తన పరిశోధనకు సహకరించిన యూనివర్సిటీ ఫౌండర్ చైర్మన్ భరత్ లాల్ గారికి, ఛాన్సలర్ డాక్టర్ రూప వాసు దేవన్, ప్రో వైస్ ఛాన్సలర్ డాక్టర్ కె. నాగ జ్యోతి గార్లకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. బాలా త్రిపుర సుందరికి డాక్టరేట్ లభించడం పట్ల పలువురు గ్రామస్థులు హర్షం వ్యక్తం చేసి, అభినందించారు.



# ఇంటి ఇంటి ప్రచారంలో రాయల

**టీ మీడియా, నవంబర్ 7,ఖమ్మం:**

జిల్లా రఘునాథపాలెం మండలంలోని పువ్వాడ నగర్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి మద్దతుగా రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు ఇంటి ఇంటికి వెళ్ళి విస ృతంగా ప్రచారం..ఈ సందరరేగా వారు మాట్లాడుతూ గడిచిన రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివ ృద్ధిని చూసి స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు..సమస్యల పరిష్కారం, అభివ ృద్ధి, సంక్షేమ పథకాల అమలు కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందన్నారు..



# సాగర్ కాలువలో లారీ డ్రైవర్ గల్లంతు

**టీ మీడియా, నవంబర్ 7, ఖమ్మం రూరల్ :**

సాగర్ కాలువలో లారీ డ్రైవర్ గల్లంతు అయిన సంఘటన రూరల్ మండలంలో చోటు చేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..మహారాష్ట్ర హస్నాబాద్ కు చెందిన లారీ డ్రైవర్ హైమద్ కిరాయి కి ఖమ్మం కు వస్తుండగా..మార్గమధ్యలోని ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో గల మద్దులపల్లి ఎన్ఎస్పీ కాలవ వద్ద ఆగి స్నానాలు చేసేందుకు ఆగారు. అహ్మద్ తో పాటు క్లీనర్ ఇద్దరు కలిసి స్నానం చేస్తుండగా డ్రైవర్ గల్లంతయాడు. విషయాన్ని స్థానికులు పోలీసులకు తెలపగా.. పోలీసులు సంఘటనలు చేరుకొని లారీ డ్రైవర్ కోసం ఎన్డీఆర్ఎఫ్ బ ృందాలతో గాలింపు చర్యలు చేపడుతున్నారు.

# ఎన్నికల బహిష్కరణ

## సర్పంచ్ లేని చోట పాలన ఎలా?



**టీ మీడియా, నవంబర్ 7,హైదరాబాద్ బ్యూరో :**

రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల వాతావరణం నెలకొన్న నేపథ్యంలో ఓ వింత సంఘటన వెలుగు చూసింది. నాగర్?కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలంలోని పలు? పంచాయతీలకు మూడో విడతలో నిర్వహించే ఎన్నికలను ప్రజలు బహిష్కరించారు. వివరాల్లోకి వెళితే, నాగర్?కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం లక్ష్మాపురం (బీకే), వంగురోనిపల్లె, కల్లులోనిపల్లె, ప్రశాంత్?నగర్? పంచాయతీలకు మూడో విడతలో నిర్వహించే ఎన్నికలను ప్రజలు బహిష్కరించారు.

ఆ పల్లెల్లో గిరిజనులు లేకున్నా ఏజెన్సీ నిబంధనల ప్రకారం సర్పంచి స్థానాలను గిరిజనులకే కేటాయించాల్సి వచ్చింది. ఎనిమిదేసి చొప్పున వార్డులున్న ఈ గ్రామాల్లో సర్పంచి స్థానాలతో పాటు నాలుగేసి వార్డులు గిరిజనులకు, మిగిలిన వార్డులు గిరిజనేతరులకు కేటాయించారు. అయితే ఈ గ్రామాల్లో గిరిజనులే లేకపోవడంతో ఆ స్థానాలు ఎప్పుడూ ఖాళీగానే ఉంటాయి.

**ప్రజలంతా చర్చించుకున్నాకే నిర్ణయం**

ఈ పరిస్థితి వల్ల తమ గ్రామాలకు అన్యాయం జరుగుతోందని, కేవలం నలుగురు వార్డు సభ్యులు ఎన్నికైనంత మాత్రాన ఎలాంటి పాలన సాగదని ప్రజలు నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఈ గ్రామాలు 2018లో పంచాయతీలుగా ఏర్పడ్డాయి. 2019లో పంచాయతీ ఎన్నికలు నిర్వహించినా నలుగురేసి చొప్పున గిరిజనేతరులు మాత్రమే వార్డు సభ్యులుగా ఎన్నికయ్యారు. గిరిజనులెవరూ లేకపోవడంతో సర్పంచులతో పాటు నాలుగేసి వార్డు సభ్యుల స్థానాలు కూడా ఖాళీగా ఉండిపోయాయి. దీంతో ప్రత్యేకాధికారుల పాలనలో అభివ ృద్ధి కుంటుపడిందని జనం ఆరోపిస్తున్నారు. వంగురోనిపల్లిలో 923 మంది, లక్ష్మాపురం (బీకే) గ్రామంలో 618 మంది, ప్రశాంత్?నగర్?లో 599 మంది ఓటర్లు ఉన్నారు. ప్రజలంతా చర్చించుకున్నాకే బహిష్కరణ నిర?యం తీసుకున్నట్లు యురేనియం వ్యతిరేక పోరాట కమిటీ ఐకాస కన్వీనర్ నాసరయ్య పేర్కొన్నారు. ఈ గ్రామాల్లో గడువు ముగిసినప్పటికే కనీసం ఒక్కరూ నామినేషన్? వేయలేదు.

**రాష్ట్రంలో పలుచోట్ల**

మరోపక్క కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో ఒక పంచాయతీ, 30 వార్డులు, మంచిర్యాలలో 3 పంచాయతీలు, 34 వార్డులు, నిర్మల్?లో ఒక పంచాయతీ, 7 వార్డులు, వికారాబాద్?లో 19 వార్డులు, జనగామలో 10 వార్డులకు మరికొన్ని జిల్లాల్లో అక్కడక్కడా నామినేషన్లు దాఖలు కాకపోవడో ఆశ్యర్యం కలిగిస్తుంది. నామినేషన్ల విత్?డ్రాకు ఈ నెల మూడో తేదితో గడువు ముగిసింది. మరోవైపు రెండో విడతలో 14వ తేదీన ఎన్నికలు జరగనున్న పంచాయతీలకు నామినేష్ల ప్రక్రియ కూడా ముగిసింది.

**సింగిల్ నామినేషన్**

పంచాయతీ ఎన్నికలు ప్రక్రియలో తొలి విడత 129 చోట్ల సర్పంచి అభ్యర్థులుగా ఒక్కరు చొప్పున మాత్రమే నామినేషన్లు దాఖలు చేశారు. దీంతో ఈ స్థానాలన్నీ ఏకగ్రీవం కానున్నట్లు అధికారులు చెబుతున్నారు. ఈ మేరకు అధికారికంగా ప్రకటించాల్సి ఉంది. నవంబర్ 29తో తొలి విడత పంచాయతీలకు నామినేషన్ల ప్రక్రియ ముగిసింది. మొత్తం 4,231 సర్పంచి పదవులకు గానూ డిసంబరు 1 నాటికి నామినేషన్ల పరిశీలన అనంతరం 22,330 మంది మిగిలారు.

**ఆదిలాబాద్ జిల్లాలో అధికం**

సర్పంచి పదవికి ఒకే ఒక్క నామినేషన్? దాఖలైన పంచాయతీలు ఎక్కువగా ఆదిలాబాద్ జిల్లాలోనే ఉన్నాయి. ఈ జిల్లాలోనే ఏకంగా 30 చోట్ల ఒక్కటి చొప్పున మాత్రమే నామినేషన్లు దాఖలయ్యాయి. తర్వాతి స్థానాల్లో వికారాబాద్ (16), నిర్మల్ (9), కుమురం భీం ఆసిఫాబాద్, నిజామాబాద్, నారాయణపేట, సిద్దిపేట, మెదక్ (6), జనగామ, కామారెడ్డి, రాజన్న సిరిసిల్ల (5), రంగారెడ్డి, ఖమ్మం (4), నాగర్‌కర్నూల్, భద్రాద్రి కొత్తగూడెం, వనపర్తి (3), మహబూబ్?నగర్, సంగారెడ్డి, మంచిర్యాల, వరంగల్ (2), హనుమకొండ, జయశంకర్? భూపాలపల్లి, ములుగు, జగిత్యాల, మహబూబాబాద్ (ఒక్కొక్కటి చొప్పున) జిల్లాలు ఉన్నాయి. మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

టీ మీడియా, నవంబర్ 7,కామేపల్లి: ఖమ్మం జిల్లా కామేపల్లి మండల కేంద్రానికి చెందిన ముక్తి సాంబశివరావు(మాజీ జర్నలిస్టు అనారోగ్యంతో ఇటీవల మ ృతి చెందాడు. తోటి మిత్రుడు మ ృతి చెందడంతో ఇంటి పెద్ద దిక్కును కోల్పోయిన అతని కుటుంబాన్ని ఆదుకోవాలనే సంకల్పంతో 2000–2001 కామేపల్లి హైస్కూల్లో పదోతరగతి చదివిన పూర్వ విద్యార్థులు, ఎన్ఆర్ఐలు సామినేని సునీల్, తాటిపల్లి నవీన్ కుమార్ లతో పాటు పూర్వ విద్యార్థులు తమకు తోచినంత ఆర్థిక సహకారం అందించారు.

## క్రిస్మస్ సెలవులు వచ్చేస్తున్నాయ్

- నాలుగు రోజులు అవకాశం



**టీ మీడియా, నవంబర్ 7,హైదరాబాద్ బ్యూరో:** రాష్ట్ర వ్యాప్తంగా డిసెంబర్ నెలలో రాత్రి చలి తీవ్రత పెరుగుతుంది. దీంతో చీకటి పడ్డాక చాలా వరకు ఆరు బయట జనసంచారం తక్కువగా ఉంటుంది. ఇక సెలవు దొరికితే జనాలు ఇళ్లకే పరిమితమవుతున్నారు. ఈ నెలలో ఉద్యోగులు, విద్యార్థులకు క్రిస్మస్ పండుగ సందర్భంగా సెలవులు కాస్త భారీగానే రానున్నాయి. 2025 సంవత్సరం చివరి నెలలో క్రిస్మస్ సెలవులు వారాంతపు సెలవులతో కలిపి వరుసగా నాలుగు రోజులు సెలవులు వచ్చే అవకాశం ఉంది. ప్రభుత్వం జారీ చేసిన అకడమిక్ క్యాలెండర్ ప్రకారం.. డిసెంబర్ 2025లో మొత్తం ఆరు రోజులు సెలవులు రానున్నాయి. వీటిలో 7,14,21,28తేదీల్లో ఆదివారాలు, 13న రెండో శనివారం, 27న నాల్గవ శనివారం, డిసెంబర్ 25న క్రిస్మస్ పండగ రానున్నాయి. క్రిస్మస్ మరుసటి రోజు అంటే డిసెంబర్ 26వ తేదీన బాక్సింగ్ డేకి కూడా సెలవు ఉంది. ఈ ప్రకారంగా చూస్తే.. డిసెంబర్ 25 (గురువారం) క్రిస్మస్‌తోపాటు డిసెంబర్ 26 (శుక్రవారం) బాక్సింగ్ డే, డిసెంబర్ 27 (శనివారం) నాల్గవ శనివారం, మరుసటి రోజు ఆదివారంతో కలిపి మొత్తం 4 రోజుల వరకు క్రిస్మస్ సెలవులు రానున్నాయి. ఉద్యోగులు ఈ ఒక్క రోజు కూడా సెలవు తీసుకుంటే డిసెంబర్ 24 నుంచి డిసెంబర్ 28 వరకు అంటే మొత్తం ఐదు రోజుల వరకు సెలవులు కలిసి వచ్చే అవకాశం ఉంది. ఇక క్రైస్తవ విద్యా సంస్థలకు ఏకంగా డిసెంబర్ 21 నుంచి 28 వరకు మొత్తం 8 రోజుల పాటు సెలవులు వచ్చే అవకాశం ఉంది. దీంతో సెలవులకు ముందు నుంచే ప్రణాళికలు రూపొందించుకుంటున్నారు. దీంతో డిసెంబర్, జనవరి రెండు నెలలకు అటు ట్రైన్లు, ఇటు బస్సులు అన్ని చోట్ల ముందుగానే రిజర్వేషన్లు పూర్తయ్యాయి.

## బికేఆర్ ఫౌండేషన్ ఉచిత వైద్య శిబిరం

**టీ మీడియా, డిసెంబర్ 7,మేడ్చల్:**



బీకేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ బహదూర్‌పల్లి ఇందిరామ కాలనీ లో 11వ ఉచిత వైద్య శిబిరం నిర్వహించబడింది. సీఎంఆర్ హాస్పిటల్ వైద్య బృందంతో కలిసి జరిగిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందించడమే లక్ష్యమని ఆయన తెలిపారు. ముందస్తు ఆరోగ్య పరీక్షల ప్రాముఖ్యతను వివరించిన ఆయన, ప్రజలు ఇలాంటి శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం మెడికవర్ వైద్య బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏ ఆర్ సాధు యాదవ్ మాజీ సర్పంచ్ కావలి గణేష్ పరశురాం గౌడ్ ధర్మారెడ్డి రాంబాబు గౌడ్ గోపాల్ రెడ్డి చారి పలువురు స్థానిక నాయకులు ,కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## పాత్రికేయున్ని పరామర్శించిన మాజీ మంత్రి కొప్పుల

**టీ మీడియా, డిసెంబర్ 7,ఎండపల్లి:**




మండల కేంద్రానికి చెందిన నవతెలంగాణ దినపత్రిక పాత్రికేయుడు బొడ్డు రాజేశంను మాజీ మంత్రి, స్థానిక శాసనసభ్యులు కొప్పుల ఈశ్వర్ ఆదివారం రోజున పరామర్శించారు. ఇటీవల ప్రమాదంలో కాలు ఫ్యాక్చర్ అయిన విషయం తెలుసుకున్న ఈశ్వర్,తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న రాజేశంను స్వయంగా కలిసి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ప్రమాదం జరిగిన తీరు, చికిత్స వివరాలపై మాజీ మంత్రి ఆరా తీశారు. త్వరగా కోలుకోవాలని, ఆయనికి అండగా ఉంటామని రాజేశం కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా ఆయన వెంట మండల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సింహాచలం జగన్, మాజీ సర్పంచ్ మారం జలంధర్ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎలెటి కృష్ణారెడ్డి,తనుగుల జిత్తు, కలువాలా గంగాధర్ రావు, తనుగుల జగతితో పాటు పలువురు పార్టీ నాయకులు,కార్యకర్తలు ఉన్నారు.

## గుడుంబా స్థావరాలపై పోలీసుల దాడులు

**టీ మీడియా, నవంబర్ 7,బెల్లంపల్లి:**



మంచిర్యాల జిల్లా కాసిపేట మండలం దేవాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని లంబాడీతండా(డీ) గ్రామ శివారులో ఆదివారం గుడుంబా స్థావరాలపై దేవాపూర్ పోలీసులు దాడులు చేశారు. దేవాపూర్ ఎస్ఐ గంగారాం తెలిపిన వివరాల ప్రకారం.. లంబాడీతండా గ్రామ శివారులో గుట్టు చప్పుడు కాకుండా గుడుంబా తయారు చేస్తున్నారని, సమాచారం మేరకు పోలీసులు వెళ్లి ఆకస్మికంగా దాడులు చేశారు. ఈ తనిఖీల్లో లభ్యమైన 1000 లీటర్ల బెల్లం పానకంతో పాటు సామాగ్రిని ధ్వంసం చేశారు. గుడుంబా తయారు చేసినా, విక్రయించినా చర్యలు తీవ్రంగా ఉంటాయని ఎస్ఐ గంగారాం హెచ్చరించారు. గుడుంబా నియంత్రణపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. గుడుంబా నిర్మూలన కోసం అందరూ సహకారం చేయాలని, గ్రామంపై నిరంతరం నిఘా ఉంచుతామన్నారు. ఈ దాడుల్లో సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన జిల్లా కార్యవర్గం ఏర్పాటు

**టీ మీడియా, నవంబర్ 7, నిర్మల్:**




నిర్మల్ జిల్లా తెలంగాణ ముస్లిం ఎంప్లాయిస్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నట్టు సంఘ సభ్యులు తెలిపారు. సంఘ భవనంలో జరిగిన సర్వసభ్య సమావేశములో జిల్లా గతములో చేసిన కార్యవర్గము వారి కాలంలో చేసిన పూర్తి నివేదిక సమర్పించడం జరిగింది. రాబోవు రెండు సంవత్సరాల కాలమునకు జవాద్ హుస్సేన్ అధ్యక్షులుగా, ఇంతియాజ్ అహ్మద్ ప్రధాన కార్యదర్శిగా మతీన్ అసోసియేట్ అధ్యక్షులుగా మొయిజుద్దీన్ ఆర్థిక కార్యదర్శిగా, నజీర్ ఖాన్ ముఖ్య సలహాదారులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. షేక్ హయత్, రిటైర్డ్ ఎంఈఓ, ప్రస్తుత జిల్లా హజ్ సొసైటీ అధ్యక్షులు ఎన్నికల పర్యవేక్షకులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖలలో సంబంధించిన ముస్లిం ఉద్యోగులు పాల్గొన్నారు.



## నారాయణ సార్ ఆశాల సాధనకు కృషి

**టీ మీడియా, నవంబర్ 7, నిర్మల్ :**

ఉద్యోగులకు రైతులకు ఎంతో సేవలు చేసిన కామ్రేడ్ నారాయణ సార్ సేవలు మరువలేనివని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆరే విజయ్ కుమార్ కుమార్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో టీఎన్జీవో కార్యాలయంలో నారాయణ సార్ సంస్మరణ దినోత్సవం జరుపుకున్నారు. ఉపాధ్యాయ సంఘం నేతగా ఉద్యోగులకు ప్రయోజనం చేయడమే కాకుండా రైతు సమస్యలపై ఆయన అనేక పోరాటాలు చేశారన్నారు. ఆయన ఆశయాల సాధనకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘం నాయకులు నందిరామయ్య, రాజన్న, ఆకుల సుదర్శన్, సర్వోత్తమ్ రెడ్డి, మురళి, హరిత, ఎస్ఎం రెడ్డి తదితరులు ఉన్నారు.

## సిపిఐ(ఎం) పేరుతో ప్రజలను మోసం సహించం

- హెచ్చరించిన జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు



**టీ మీడియా, నవంబర్ 7,వైరా :**

సిపిఐ(ఎం) పేరుతో విప్పలమడక గ్రామం ప్రజలను అయోమయానికి గురి చేసి, ప్రజలను మోసం చేస్తూ పార్టీకి ద్రోహం చేస్తే సహించమని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు హెచ్చరించారు. విప్పలమడక గ్రామంలో సిపిఐ(ఎం) ఆధ్వర్యంలో సిపిఎం సర్పంచ్, వార్డు మెంబర్లను జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, సిపిఎం పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం చేపట్టారు. టిఆర్ఎస్ జనసేన పార్టీలు బలపరిచిన సిపిఎం సర్పంచ్ అభ్యర్థని ముత్తామల సంపూర?ను గెలిపించాలని గ్రామంలో ప్రదర్శన ర్యాలీ చేపట్టారు. ఈ సందరరేగా గరిడేపల్లి వెంకటేశ్వర్లు భవనం వద్ద జరిగిన సభలో జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు మాట్లాడుతూ సిపిఎం పార్టీ అభ్యర్థి సంపూర?ను గెలిపించి గ్రామ అభివ ృద్ధికి సహకరించాలని కోరారు. సిపిఎం పార్టీ పేదల పక్షాన పోరాడే పార్టీ అని, నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం క ృషి చేస్తుందని అన్నారు. గ్రామంలో కొంతమంది వ్యక్తులు సిపిఎం పార్టీ పేరుతో కాంగ్రెస్ పార్టీతో పొత్తు పెట్టుకొని ప్రజలను మోసం చేసే విధంగా ప్రవర్తిస్తున్నారని, అలాంటి వ్యక్తులను నమ్మవద్దని హెచ్చరించారు. గ్రామంలో సిపిఎం పార్టీ తరఫున పోటీ చేస్తున్న సర్పంచ్ అభ్యర్థికే ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. అనంతరం లింగన్నపాలెం గ్రామంలో సిపిఎం అభ్యర్థి బాణాల క ృష?మాచారి విజయాన్ని కాంక్షిస్తూ ప్రచారం చేపట్టారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బాణోత్ చంద్రావతి, సిపిఎం నాయకులు బాణాల శ్రీనివాసరావు, తోట నాగేశ్వరరావు, బాణాల వెంకట్రావమ్మ, గుడిమెట్ల మోహన్ రావు, కొంగర సుధాకర్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు పారుపల్లి నాగం, అక్కిశెట్టి వెంకటేశ్వర్లు, మేడ రాంబాబు, సిపిఎం, టిఆర్ఎస్ జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## ఇంద్రానగర్ కాలనీలో మెగా ఉచిత వైద్య శిబిరం

**టీ మీడియా, నవంబర్ 7,హనుమకొండ :**

హనుమకొండ ఎన్జీవోస్ కాలనీ రోడ్ వద్దిరాజు అపార్ట్మెంట్లో ఇందిరానగర్ కాలనీ డెవలప్మెంట్ కమిటీ ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు విష?వర్ధన్ రెడ్డి, రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలకమండలి సభ్యులు ఇ.వి శ్రీనివాసరావు, స్థానిక కార్పొరేటర్ గుజ్జుల వసంత మహేందర్ రెడ్డి, బీసీ సంక్షేమ సంఘం మహిళా విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి తేళ్ల సుగుణలు మెగా ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. వాసన్ ఐ కేర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించారు. ఫాతిమా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్ పి.సుఖేష్ రెడ్డి ఆర్థోపెడిక్ అండ్ రోబెటిక్ సర్జన్ చే బోర్డ్ డెసిక్ టెస్ట్ నిర్వహించారు. డాక్టర్ కిరణ్ డెంటల్ పరీక్షలు, డాక్టర్ వైద్యం గౌతమ్ జనరల్ ఫిజీషియన్ వైద్య పరీక్షలు చేయడం జరిగింది. ఈ ఉచిత వైద్య శిబిరంలో 500 మందికి పైగా ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇందిరానగర్ కాలనీ అధ్యక్షులు జనార్దన్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ కుమారస్వామి, ప్రధాన కార్యదర్శి తేళ్ల కిషోర్, రావుల నారాయణరెడ్డి, సత్యనారాయణ, నెల్లుట్ల శివప్రసాద్, వేణు, మహేందర్, పాపారావు, రంజిత్, కమిటీ సభ్యులు, కాలనీవాసులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అధికార పార్టీ అభ్యర్థులను గెలిపిస్తేనే అభివృద్ధి

- శాసనసభ్యుడు వేముల వీరేశం

**టీ మీడియా, నవంబర్ 7,చిట్యాల :**



అధికార పార్టీకి చెందిన సర్పంచ్, వార్డ్ మెంబర్ అభ్యర్థులను గెలిపిస్తేనే గ్రామాలు అన్ని రంగాల్లో అభివ ృద్ధి చెందుతాయని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. ఆదివారం చిట్యాల మండలంలో వివిధ గ్రామాలలో సర్పంచ్, వార్డు మెంబర్ల గెలుపు కోసం నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వం ఆధ్వర్యంలో ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేయడంతో పాటు అభివ ృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. గ్రామాలలో మౌలిక వసతుల అభివ ృద్ధి కోసం అధికార పార్టీకి చెందిన అభ్యర్థులు ప్రజాప్రతినిధులుగా ఉంటేనే గ్రామాలు అన్ని రంగాల్లో అభివ ృద్ధి చెందుతాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే నిధులతో గ్రామాలు అన్ని రంగాల్లో అభివ ృద్ధి చెందుతాయన్నారు. గ్రామాల్లో ఎన్నో ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న అభివ ృద్ధి పనులను పూర్తి చేయాలంటే అధికార పార్టీకి చెందిన అభ్యర్థులు ప్రజాప్రతినిధులుగా ఉంటేనే అది సాధ్యమవుతుందని అన్నారు. మండలంలోని వివిధ గ్రామాలలో పెండింగ్ ప్రాజెక్టులను, అభివ ృద్ధి పనులను ఎన్నికల అనంతరం వెంటనే పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు పున్న కైలాష్, డిసిసి ప్రధాన కార్యదర్శి పోకల దేవదాస్, మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనరసింహ, అంతటి నరసింహ గౌడ్, ఆవుల యాదయ్య, సురికి లింగస్వామి, అందే రాములు, బండ గిరిజ, అమనగంటి పారిజాత, సాగర్ల యాదమ్మ, జోగు సురేష్, మాజీ సర్పంచ్ జనగాం రవీందర్ గౌడ్, మాజీ ఎంపిటిసి వడ్డేపల్లి లక్ష్మయ్య, జనగాం అంజయ్య గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## టపాసుల వల్ల అగ్ని ప్రమాదం

- రూ.2 లక్షల ఆస్తి నష్టం

**టీ మీడియా, నవంబర్ 7,కోదాడ:**



కోదాడ మండలం కూచిపూడి గ్రామంలో గ్రామానికి చెందిన ఓ వ్యక్తి అంత్యక్రియల సందరరేగా టపాసులు పేల్చిన సమయంలో చెలరేగిన నిప్పు చినగులు సమీపంలోని గడ్డువాములపై పడటంతో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో గ్రామానికి చెందిన మెట్టు శ్రీనివాసరావు, రామిశెట్టి మొగిలి, పసుపులేటి శ్రీనివాసరావు, శెట్టి గోవిందరావులకు చెందిన మొత్తం నాలుగు గడ్డువాములు పూర్తిగా దగ్ధమయ్యాయి. ఈ ప్రమాదంలో సుమారు రూ. 2 లక్షల విలువైన ఆస్తి నష్టం వాటిల్లినట్లు బాధితులు తెలిపారు. సమాచారం అందుకున్న వెంటనే ఫైర్ ఇంజన్ సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చింది. ఈ దురెటనలో ఎటువంటి ప్రాణనష్టం జరగలేదని అధికారులు తెలిపారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం వెంటనే సహాయం చేసి తగిన పరిహారం అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**టీ మీడియా, నవంబర్ 7,కామేపల్లి:**



ఖమ్మం జిల్లా కామేపల్లి మండల కేంద్రానికి చెందిన ముక్తి సాంబశివరావు(మాజీ జర్నలిస్టు అనారోగ్యంతో ఇటీవల మ ృతి చెందాడు. తోటి మిత్రుడు మ ృతి చెందడంతో ఇంటి పెద్ద దిక్కును కోల్పోయిన అతని కుటుంబాన్ని ఆదుకోవాలనే సంకల్పంతో 2000–2001 కామేపల్లి హైస్కూల్లో పదోతరగతి చదివిన పూర్వ విద్యార్థులు, ఎన్ఆర్ఐలు సామినేని సునీల్, తాటిపల్లి నవీన్ కుమార్ లతో పాటు పూర్వ విద్యార్థులు తమకు తోచినంత ఆర్థిక సహకారం అందించారు.

## రైస్ మిల్ పై సివిల్ సప్లై అధికారుల దాడి

- 600 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

**టీ మీడియా, నవంబర్ 7,హుజురాబాద్ :**



కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండలం బోర్నపల్లి గ్రామ శివారులోని శ్రీలక్ష్మి రైస్ మిల్లులో అక్రమంగా నిల్వ ఉంచిన సుమారు 600 క్వింటాళ్లపైన రేషన్ బియ్యాన్ని ఎన్ ఫోర్స్ మెంట్, టాస్క్ ఫోర్స్ అధికారులు పట్టుకున్నారు. పక్కా సమాచారంతో అధికారులు మెరుపు దాడి చేసి రెండు ఆటో లను సీజ్ చేశారు.అలాగే మిల్లు యజమానిపై 6–ఏ కేసు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. సీజ్ చేసిన బియ్యాన్ని సివిల్ సప్లై డీఎం కు అప్పగించారు. ఈ దాడుల్లో సివిల్ సప్లై ఓఎస్డీ ప్రభాకర్, ప్రత్యేక అధికారి లక్ష్మారెడ్డి, టాస్క్‌ఫోర్స్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వసంత్ కుమార్, ఎస్సై జంపయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనివాస రామానుజన్ టాలెంట్ పరీక్షలు విజయవంతం

**టీ మీడియా, నవంబర్ 7,మహబూబ్ నగర్**




రామేశ్వరమ్మ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో ఫౌండర్ మంకాల శ్రీనివాసులు నిర్వహించిన శ్రీనివాస రామానుజన్ టాలెంట్ ఎగ్జామ్ విజయవంతంగా ముగిసింది. శ్రీనివాస రామానుజన్ జయంతి సందరరేగా ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోని 5,6,7,8,9,10 తరగతుల విద్యార్థులు దాదాపు 4,500 మందికీ పైగా ఆదివారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని కమలా గార్డెన్స్, అక్షర కాలేజీలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాలలో టాలెంట్ ఎగ్జామ్ రాశారు. ఎగ్జామ్ లో ఫస్ట్ వచ్చిన వారికి తరగతుల వారీగా నిర్వాహకులు రూ. 3000/– నగదు బహుమతి, ఎగ్జామ్ రాసిన ప్రతి విద్యార్థికి మూల్యాంకనం అనంతరం మెడల్ బహుకరిచానున్నారు. త్వరలోనే ఫలితాలు వెల్లడిస్తామని, ఎగ్జామ్ నిర్వహణకు సహకరించిన అందరికి నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నిర్వాహకులు పద్మజ, వెంకటేశ్వర్లు, ప్రతిభ, నితిన్, శ్రావ్య శైలేష్, విద్య సాగర్, శ్రీలక్ష్మీ, స్రవంతి, ప్రవీణ్, కుసుమ, సుమలత, రమేష్, మురళీకృష?, రవి, శ్రీకాంత్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## పగలు రాజకీయం.. రాత్రి తాంత్రిక పూజలు

- మాజీ సర్పంచ్ నిర్వాహకం

**టీ మీడియా, నవంబర్ 7,దమ్మపేట:**



మారుమూల గిరిజన గ్రామంలో క్షుద్రపూజల కలకలం రేపింది. భద్రాద్రి కొత్తగుడెం జిల్లా దమ్మపేట మండలంలో పంచాయతీ ఎన్నికల సమయంలో జరిగిన పూజలు.. భయాందోళనకు దారితీశాయి.. మండలంలోని కొమ్ముగూడెం గ్రామంలో ఓ మాజీ సర్పంచ్ పగలు రాజకీయ నాయకుడిగా చెలామణి అవుతూ రాత్రి సమయంలో క్షుద్రపూజలు చేస్తున్నట్టు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అమాయక గిరిజనుల అమాయకత్వాన్ని సొమ్ము చేసుకోవడానికి, అలాగే భయపెట్టడానికి నారపోగు నాగరాజు అనే మాజీ సర్పంచ్ తాంత్రిక పూజలు చేస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్నాడని గ్రామస్తులు చెబుతున్నారు. తాంత్రిక విద్యలతో గాలిలో నిమ్మకాయలు నిలబెడుతూ అమాయక గిరిజనులని మభ్యపెట్టడమే కాకుండా ఓ క్షుద్ర మంత్రికుడిని తీసుకొచ్చి పూజలు చేస్తున్నట్టు గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అన్నం రాసులపై జంతువుల మాంసం పెట్టి రక్త తర్పణాలు చేసి క్షుద్ర శక్తులను ఆధీనంలోకి తీసుకునేందుకు మాంత్రికుడితో పూజలు చేయిస్తున్నట్టు తెలియడంతో గ్రామస్తులు మరింత భయాందోళనలో ఉన్నారు. నాగరాజు గతంలో కూడా ఫేక్ పాస్ పుస్తకాల కేసులో జైలు శిక్ష అనుభవించి వచ్చాడని.. క్రిమినల్ మెంటాలిటీ కలిగిన ఇతను డబ్బే ప్రధాన ధ్యేయంగా క్షుద్ర పూజలు, తాంత్రిక విద్యలు అంటూ భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని పలువురు పేర్కొంటున్నారు. ఈ టెక్నాలజీ యుగంలో కూడా మూఢ నమ్మకాల పేరుతో అమాయక ప్రజలను మభ్యపెట్టి క్షుద్ర పూజలు చేస్తూ గ్రామస్తులను భయభ్రాంతులకు గురి చేస్తున్న మాజీ సర్పంచ్ పై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. ప్రశాంతంగా ఉన్న తమ గ్రామంలో ఇటువంటి తాంత్రిక పూజలకు పాల్పడే వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని, గ్రామాల్లో మూఢనమ్మకాల పై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని పలువురు నాయకులు, యువత కోరుతున్నారు.